679) ధన్న్యాసి

ప॥ ఎందుకు బనిగొందము యేమి సేత మివియెల్లా । చెందిన మాకిక బుద్ధి చెప్పవే నారాయణా ।

చ॥ హరినామమొకటనే అణగె బాపములు । వొరసి యన్నినామము లూరకున్నవి ।
సిరు లిచ్చె గలవెల్లా శ్రీపతినామ మొకటే । పెరనామములెల్లా పెట్టెలలో నున్నవి ॥

చ॥ గోవిందనామ మొకటే కూడపోసె బుణ్యములు । వేవేలు నామములకు వెలలున్నవా ।
శ్రీవిష్ణునామ మొకటే చేతికిచ్చె వైకుంఠము । తావై యున్న నామములు తమకించీ నీవికి ॥

చ॥ ఇత్తల కేశవునామ మియ్యగలవెల్లా నిచ్చె । పొత్తులనామములెల్లా బొంచుకున్నవి ।
చిత్తమున నిన్ను జూపె శ్రీవేంకటేశనామమే । హత్తిననామములెల్లా నందులోనే నున్నవి ॥